# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని




**విశ్వంభర, కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం ప్రాంత రైతు కష్టాలను తెలుసుకొని వారికి అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నటువంటి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పై వైసీపీ నాయకులు అనవసరపు మాటలతో నిందలు వేయడం మానుకోవాలని కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు హెచ్చరించారు. ప్రజావేదికలో టీడీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడుతూ ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన నాయకులుగా తీర్చిదిద్దడంలో తెలుగుదేశం పార్టీకి మించి ఏ పార్టీని లేదని దేశంలో ఎంతోమంది ఉన్నతమైన నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకులు కార్యకర్తలను సరైన మార్గంలో నడిపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేని వైసీపీ నాయకులు ఎమ్మెల్యే మీద అనవసరపు మాటలు మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హెచ్చరించారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ కనుసనల్లో రాష్ట్రం నడుస్తుంటే తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపిన విషయం గుర్తుంచుకోవాలన్నారు.కొత్తగా నాయకులుగా ఎదుగుతున్న వారు రాజకీయంలో విలువలు నేర్చుకోవాలని మంచి నడవడికతో రాజకీయాలు చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మంచి రైతుబిడ్డ, అందరివాడు, మంచికి మారుపేరు కలిగిన వారు పేదలకు సాయం చేసే గుణం కలిగిన నాయకుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎన్నో అవార్డులు అందుకున్న గొప్ప వ్యక్తి వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడపాలన్న లక్ష్యంతోనే ఈ ప్రాంతాన్ని ఎంచుకుని ఇక్కడ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఆయన సొంతంగా కొన్ని కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధికి నాంది పలికారన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి వారికోసం శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి జీడిపల్లి నుంచి నియోజకవర్గానికి నీళ్లు ఇస్తే నియోజకవర్గంలోని రైతులకు మంచి జరుగుతుంది అన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఆలస్యం అవుతుంది అని చెప్పిన సొంత నిధులు వెచ్చించి కాలువ పనులు ప్రారంభించి చేస్తున్నారు. తన కష్టంతో పైకి వచ్చిన శ్రీమంతుడు ఎమ్మెల్యే ఇసుకను ఇతర రాష్ట్రాలకు అమ్మి, నాసిరకం మద్యం అమ్మి ప్రజలను హింసించిన పార్టీ మీ వైసీపీ పార్టీ అది మరిచి మాట్లాడటం మంచిది కాదు.. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించింది వాస్తవం కాదా గృహ నిర్బంధాలు చేయించింది తెలియదా నేడు ఎక్కడా కూడా అక్రమ కేసులు పెట్టడం గాని హింసించడం గాని ఇబ్బంది పెట్టడం గాని జరగడం లేదు ఇది మా ప్రభుత్వం పాలనకు నిదర్శనం కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఎన్నో పాఠశాలలకు డెస్కులు మరియు పాఠశాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులు కేటాయించిన వ్యక్తి ఇప్పటికే నియోజకవర్గంలో 27 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నాలుగు కోట్లతో బీటీ రోడ్లు వేయించిన ఘనత ఎమ్మెల్యే అమిలినేని అంటూ పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమిపై విమర్శలు చేసేది మానుకోవాలంటూ మీడియా ముఖంగా తెలిపారు.



## లంబోదర యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శాంతినగర్ కాలనీ లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు గణేష్ మండపం ముందు వివిధ సాంప్రదాయ పద్ధతిలో ముగ్గులను అలంకరించారు. చిన్నారులకు అట విడుపు కోసం కుర్చీలాట నిర్వహించారు అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో లంభోధర యూత్ అసోసియేషన్ శ్రీనాథ్, రిత్విక్, సాయి, జితేందర్, దీపక్, శివ, గణేష్, రఘు, కళ్యాణ్, అభి, కుమార్, లోకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మెడకు వైరు బిగించి భర్తను చంపేసిన భార్య

**విశ్వంభర, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కేసారంలో దారుణం చోటు చేసుకుంది. రోజూ మద్యం తాగి వేధిస్తున్న భర్త మెడకు వైరు బిగించి భార్య హతమార్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బంట్వారం మండలం రొంపల్లి గ్రామానికి చెందిన కురువ కుమార్(36), రేణుక (34) భార్యాభర్తలు. గ్రామంలోని ఓ వెంచర్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కుమార్ రోజూ మద్యం తాగి వచ్చి భార్యను వేధించేవాడు. ఆదివారం కూడా భార్యను తిడుతూ చంపేస్తానని బెదిరించాడు. దీంతో ఆమె కోపంతో అతడి కళ్లలో కారం చల్లి, కేబుల్ వైరుతో గొంతు బిగించి చంపేసింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఘనంగా గణపతి హోమం

**విశ్వంభర, సూర్యాపేట:** శ్రీశ్రీ నగర్ గణేష్ 22వ నవరాత్రోత్సవాల సందర్భంగా ఆదివారం రోజున ఘనంగా గణపతి హోమం జరిగింది కిషోర్ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగింది భక్తులు దంపతులు పెద్ద ఎత్తున హాజరై హోమం యొక్క నియమాలను పాటిస్తూ ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ మాట్లాడుతూ ప్రజలు అందరు సంతోషం తో ఉండే విధంగా ప్రతి కుటుంబానికి ఇలాంటి విఘ్నాలు కలగకుండా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షంచారు. కార్యక్రమం లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రంగరాజు రుక్మారావు, బడుగుల శ్రీనివాస్ యాదవ్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కడియం గిరిమాజి, మాధవరం వెంకటేశ్వర రావు, వరికుప్పల గంగరాజు, కర్ర భిక్షం రెడ్డి, మాలి అనంత రెడ్డి, సతీష్ రెడ్డి, శేఖర్, కిషోర్, గోలి శ్రీనివాస్, పక్కీరు సైదిరెడ్డి, పాలకుర్తి వెంకన్న, బాసనపల్లి అంజయ్య, కొమ్మ శ్రీశైలం, పెద్దింటి శేఖర్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కడియం రాజు, బోళ్ల సందీప్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి దహన సంస్కారాలు నిర్వహించిన ముస్లిం యువకులు



**విశ్వంభర, కోదాడ :** కోదాడ పట్టణం లోని ఉర్దూ స్కూల్ సమీపం లో నివాసం ఉంటున్న అనాధ రాజమ్మ అనే ముసలమ్మ మరణించగా అన్నీ తామే అయ్యి ముస్లిం యువకులు రాజమ్మకు దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ యువకులు మాట్లాడుతూ సహాయం చేయడానికి గొప్ప మనసు ఉంటే చాలని కులం,మతం,గోత్రం తో పని లేదన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం మృతురాలిని ఖననం చేయటం తో పలువురు పట్టణ ప్రజలు ఆ యువకులను అభినందించారు.

## జీవన తాత్వికత తెలిసిన కవి మునాస వెంకట్




**విశ్వంభర, నల్లగొండ :** ప్రకృతితో మమేకమై జీవన తాత్వికతను తన కవిత్వంలో నేర్పుగా ఆవిష్కరించగల కవి మునాసు వెంకట అని ప్రజా కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో ఆదివారం గుత్తా సుఖేందర్ రెడ్డి నివాసంలో నల్లగొండకు చెందిన ప్రముఖ కవి మునిసి వెంకట్ కవిత్వం దాపు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ అస్తిత్వ ఉద్యమాలలో దళిత బహుజన కవిత్వాన్ని సుసంపన్నం చేసిన కవుల్లో మునసు వెంకట్ ముందు వరుసలో ఉంటారన్నారు. దాపు కవిత్వ పుస్తకాన్ని విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ విమర్శకులు అంబటి సురేంద్ర రాజు మాట్లాడుతూ అట్టడుగు వర్గ జీవితాలతో అంతర్జాతీయ స్థాయి కవిత్వం రాసిన వారు మునాసు వెంకట్ అని కొనియాడారు. మరొక విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ నవ్యమైన అభివ్యక్తితో తనదైన శైలిలో కవిత్వం రాసిన ఉనాసు వెంకట్ కవిత్వం తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం అజరామరం అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి గాయక సిద్ధార్థ, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య భాను శ్రీ కొత్వాల్, పెరుమాళ్ళ ఆనంద్, అంబటి వెంకన్న, తుల శ్రీనివాస్, మేరెడ్డి యాదగిరి రెడ్డి, శీలం భద్రయ్య, బోధనం నర్సిరెడ్డి, పగడాల నాగేందర్, భూతం ముత్యాలు, సాగర్ల సత్తయ్య, కస్తూరి ప్రభాకర్ మాదగాని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికను

## ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో అందించిన ప్రభుత్వం



**విశ్వంభర, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుకుపై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో అందజేసింది. ప్రధానంగా 3 ఆనకట్టల ప్రణాళిక, నిర్మాణంలో లోపాలు, తప్పిదాలు ఉన్నాయని నివేదిక తేల్చింది. అంచనాల తయారీ, పరిపాలన అనుమతుల్లో లోపాలు ఉన్నాయని పేర్కొంది. ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ అనుమతుల్లోనూ లోపాలు ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది.''నిపుణుల కమిటీ ప్రకారం మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించరాదు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేనందునే మేడిగడ్డ నిర్మించారనడం సహేతుకం కాదు. అప్పటి సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకారమే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌లు నిర్మించారు. ఆనకట్టల నిర్మాణానికి ఇచ్చిన కాంట్రాక్ట్ విధానం సరికాదు. డీపీఆర్ పూర్తిగా పరిశీలించకుండానే అంచనాలు ఆమోదించారు.కాంట్రాక్టర్ల లబ్ధికే అంచనాల పెంపు నిబంధనలు సడలించారు. ఏజెన్సీలకు లబ్ధి చేకూర్చాలన్న దురుద్దేశంతోనే అంచనాలు సవరించి ఖజానాకు నష్టం చేకూర్చారు. అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ నిర్వహణ సరిగా లేదు. ఆనకట్టల డిజైన్లు, డ్రాయింగ్స్‌లో పూర్తిగా లోపాలున్నాయి. మేడిగడ్డకు సబ్‌స్టాన్షియల్ సర్టిఫికెట్ ఇవ్వడం అక్రమం''అని జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికలో పేర్కొంది.



## పూజారి సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**విశ్వంభర, హనుమకొండ :** పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కీ.శే పూజారి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

### బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన

## టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్



**విశ్వంభర, మహేశ్వరం :** బిఎస్పి రాష్ట్ర అధ్యక్షునిగా ఇబ్రాం శేఖర్ టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు.వై యాదగిరి, మహేష్‌గౌడ్, శుభాకాంక్షలు తెలియజేశారురంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ కు చెందిన ఇబ్రాం శేఖర్ ను టిఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు వై యాదగిరి మహేష్ గౌడ్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా. మహేశ్వరం నియోజకవర్గం నుంచి బాలాపూర్ మండల నివాసి శేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడం అభినందనీయం

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్




**విశ్వంభర, మిర్యాలగూడ :** బీసీ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంచుతూ చట్టం చేయడానికి అసెంబ్లీలో చర్చలో పాల్గొని మద్దతు తెలియజేసిన టిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎంఐఎం పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు లింగం గౌడ్ పేర్కొన్నారు. అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టానికి రాష్ట్ర గవర్నర్ ఆమోదించాలని బీసీ రిజర్వేషన్ల పెంపు చట్టానికి యావత్ తెలంగాణ సమాజం సహకరించి మద్దతు తెలపాలని, బీసీ రిజర్వేషన్లపై దయచేసి ఎవరు కోర్టుకు వెళ్లొద్దనీ, న్యాయస్థానాలను అడ్డం పెట్టుకొని బీసీల నోటికాడ ముద్దను గుంజుకోవద్దని బీసీ సంఘాల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.



ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకుడు వెల్దండ జైపాల్ రెడ్డి ని ఆదివారం ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, పిరమిడ్ చైర్మన్ కోర్పోలు విజయభాస్కర్ రెడ్డి, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య , కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్,, తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాఆమనగల్లు నివాళులర్పించారు. - విశ్వంభర ఆమనగల్లు



కేసముద్రం మున్సిపల్ పరిధిలోని శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నవరాత్రి పూజలు జరుపుకుంటున్న గణేశుని దర్శించుకున్న కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్. అనంతరం కమిటీ సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

- విశ్వంభర, కేసముద్రం

## రైతులు పంటల నమోదు చేయించుకోగలరు



**విశ్వంభర, ఆమనగల్ :** సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి అక్టోబర్ 31 తేదీ వరకు మీ గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించి మీరు సాగు చేసే పంటల వివరాలను సరిగా సర్వే నంబర్ల వారిగా నమోదు చేయించుకోగలరు ఈ విషయంలో అలసత్వం వహించినట్టయితే మీరు పత్తి కొనుగోలు కేంద్రం నందు మరియు వరి కొనుగోలు కేంద్రం నందు ఇబ్బందులు పడవలసి వస్తుంది . కాబట్టి ఆమనగల్ మండల గ్రామ రైతులు విధిగా పంటల నమోదు చేయించుకోగలరని మండల రైతులు తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారులు మీ గ్రామాల్లో పంటల నమోదు చేసేటప్పుడు మీరు వారిని కలిసి మీ పంటల నమోదుని చేయించుకోగలరు . ఈ పంటల నమోదు రైతు భరోసా మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాలకు అనుసంధానంగా ఉంటుంది కాబట్టి విధిగా పంటల నమోదు చేసుకున్న గలరని ఆమనగల్లు ఏవో పి . శ్రీనివాస్ గౌడ్ మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం

**విశ్వంభర, అనంతగిరి :** అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీ అమోదం తెలపడం చరిత్రాత్మకమని మండల కాంగ్రెస్ బీసీ నాయకులు,స్వర్ణ నంది అవార్డు గ్రహీత డా.ముత్తినేని కోటేశ్వరరావు ఓ ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం దేశ రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీకి సాధ్యమైందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా బీసీల్లో పండగ వాతావరణం సంతరించుకుందని ఆయన తెలిపారు.బీసీల పక్షాన నిలబడి అనునిత్యం బేసెల అభివృద్ధికి కృషి చేసే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు బీసీలందరూ రుణపడి ఉంటారని అన్నారు.



గణపతి వేడుకల సందర్భంగా బర్కత్పురా లోని బిజెపి నగర కార్యాలయంలో ఆదివారం గణపతి పూజలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, బిజెపి నాయకులు కావ్య కిషన్ రెడ్డి, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, నందకిషోర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, కృష్ణ గౌడ్, అజయ్ కుమార్, సూర్య ప్రకాష్ సింగ్, ప్రవీణ్ , యశ్వంత్, మధుసూదన్ యాదవ్ తదితరులు.

- విశ్వంభర, బర్కత్ పుర

మైసూర్ లో షూటింగ్ జరపుకుంటున్న పెద్ది సినిమా లొకేషన్ లో ప్రముఖ వ్యాపారవేత్త నెంబర్ 1 శ్రీధర్ రావు హీరో రామ్ చరణ్ తేజ, డైరెక్టర్ బుచ్చిబాబు లను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి ముందుస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ కాసేపు సినిమా విశేషాలను ముచ్చటించారు. పెద్ది సినిమా పెద్ద హిట్ కావాలని నెం 1 శ్రీధర్ రావు ఆకాంక్షించారు.

- విశ్వంభర, కర్ణాటక

